# 6. अन्तराष्ट्रीय स्तर पर हिंदी

**विधा: पत्र** **लेखक: संकलित**

## విషయ ప్రవేశం:

హిందీ కేవలం ఒక భాష పేరు కాదు. ఇది భారతీయుల శ్వాసల్లో నెలవై ఉన్న భాష. ఇది అందరి సంస్కృతి, సభ్యత, గొప్పతనానికి చిహ్నం. గాంధీజీ దేశ స్వాతంత్ర్యంతోపాటు, హిందీ భాష అభివృద్ధికి కూడా కృషి చేశారు. ప్రస్తుతం హిందీ భాష కేవలం భారతదేశానికే కాకుండా విశ్వభాషగా మారింది. ప్రపంచంలోని వివిధ దేశాల్లోని కోట్ల మంది ప్రజలకు హిందీ జీవన భాషగా అయ్యింది.

హైదరాబాద్,

08 – 09 – 2014.

ప్రియమైన స్నేహితుడికి,

నీవెలా ఉన్నావు? మీ కుటుంబం అంతా క్షేమంగా ఉందని తలుస్తున్నాను. హిందీకి సంబంధించిన చాలా కార్యక్రమాల్లో నువ్వు పాల్గొంటున్న విషయం తెలుసుకుని ఎంతో సంతోషించాను.

మన నిజ జీవితంలో హిందీ భాష గొప్పదనాన్ని తెలుసుకోవాలనుకున్నావు కదా, నీ జిజ్ఞాసకు సమాధానం ఇస్తున్నా.

భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో దేశాన్ని ఐకమత్యంగా ఉంచడానికి ఒక భాష అవసరం ఏర్పడింది. ఈ పని హిందీతోనే సాధ్యమయ్యింది. ప్రస్తుతం మనం ఒకటి కంటే ఎక్కువ భాషలు నేర్చుకోవాల్సిన అవసరం తప్పనిసరి అయ్యింది. వాటిలో ముఖ్యంగా నేర్చుకోవాల్సినవి హిందీ, ఇంగ్లిష్. హిందీ మూలంగా మనం భారతదేశాన్ని సరిగ్గా గుర్తించవచ్చు. భారతదేశపు వివిధ ప్రాంతాల్లో వివిధ భాషలు మాట్లాతున్నారు. మనం దేశంలోని ఒక ప్రాంతవారిని కలవాలంటే వారి భాష తెలుసుండాలి. ఆ భాష దేశవాసులందరికీ తెలిసుండాలి. అలాంటి భాషే హిందీ. అదే భారతీయులందర్నీ ఒకే తాటిలో బంధిస్తుంది. హిందీని తన శబ్దార్థాన్ని బట్టి కూడా భారతీయతగా భావించారు. అందువల్ల దేశ వర్తమానాన్ని, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 343 - 1 సవరణను అనుసరించి హిందీని 14 సెప్టెంబరు 1949న రాజభాషకు రూపంగా గౌరవించారు. అప్పటి నుంచి మనం ప్రతి సంవత్సరం 'సెప్టెంబరు 14'ను హిందీ దివస్‌గా జరుపుకుంటున్నాం.

ఇప్పుడు భారతదేశంలోనే కాకుండా బంగ్లాదేశ్, నేపాల్, ట్రినిడాడ్, టుబాగో, భూటాన్, మయన్మార్, ఫిజీ, గయానా, సురినామ్, దక్షిణాఫ్రికా, బహ్రేన్, కువైట్, ఒమన్, సౌదీ అరేబియన్ దేశాలు; శ్రీలంక, అమెరికా, ఇంగ్లండ్, జర్మనీ, జపాన్, మారిషస్, ఆస్ట్రేలియా దేశాల్లో హిందీ అవసరం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ వస్తుంది. విదేశాల్లో కూడా హిందీ రచనలు చేస్తున్నారు. అందులో అక్కడి సాహిత్యకారుల సహకారం కూడా ఎంతో ఉంది. విదేశాల్లో భారతీయులతో మాట్లాడటం కోసం అక్కడివారు హిందీ నేర్చుకోవడం ఎంతో గర్వించదగిన విషయం. ఈ విధంగా హిందీ ప్రాముఖ్యం నేడు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ అవుతుంది. భారతదేశమే కాకుండా మిగతా దేశాల్లో కూడా హిందీ సంస్థలు హిందీ ప్రచారం, ప్రసారంలో నిమగ్నమయ్యారు. వాటిలో కేంద్ర హిందీ సంస్థానం సేవలు మహత్తరమైనవి.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 కంటే ఎక్కువ విశ్వవిద్యాలయాలు హిందీకి సంబంధించిన కోర్సులను నిర్వహిస్తున్నాయి. బ్యాంకు, మీడియా, ఫిల్మ్ రంగాల్లోనూ హిందీ వాడుక రోజురోజుకు పెరుగుతుంది. ఈ విధంగా హిందీ కొత్త కొత్త వృత్తులకు ముఖ్య ఆధారంగా మారింది. హిందీ ద్వారా తమ భవిష్యత్తును నిర్మించుకుందాం అనే వెబ్‌సైట్‌లు కూడా ఉన్నాయి. www.rajabhasha.ni.in, www.ildc.gov.in, www.bhashaindia.com, www.ssc.nic.in, www.ibps.in, www.parliamentofindia.nic.in, www.khsindia.org www.hindinideshalaya.nic.in ప్రపంచమంతా హిందీ గొప్పతనాన్ని అర్థం చేసుకుంది. ఇది ఎంతగానో గర్వించదగ్గ విషయం, ప్రతి సంవత్సరం జనవరి 10న విశ్వ హిందీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ విధంగా హిందీ అంతర్జాతీయ స్థాయిలో శోభిల్లుతూ ఉంది. నువ్వు నీ పై చదువుల కోసం ద్వితీయ భాషగా హిందీని ఎంచుకోవచ్చా అని అడిగావు కదా, మనం జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో హిందీ గొప్పదనం ఏంటో తెలుసుకున్నాం కదా! దీని ద్వారా ఉజ్జ్వల భవిష్యత్తును నిర్మించుకోగలుగుతాం. అందుకని పై చదువుల కోసం ప్రథమ భాషగా లేదా రెండో భాషగా హిందీని ఎంచుకోవడం లాభదాయకం. నా నమ్మకం ఏమిటంటే నువ్వు హిందీ చదవడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో మన దేశం పేరును వెలుగులోకి తెస్తావు.

ఇంటిలో పెద్దలకి నా నమస్కారాలు, ఆరోగ్యం జాగ్రత్త.

నీ ప్రియమిత్రుడు

బహీద్ అహ్మద్

www.eenadupratibha.net

**చిరునామా:**

యస్. అభినవ్ కుమార్

పదోతరగతి,

ఏపీ మోడల్ స్కూల్, వెల్దండా.

మహబూబ్‌నగర్ 509 360

**शब्दार्थ:**

| | |
|---|---|
| सभ्यता | = వినమ్రత, మర్యాద Manners तमीज |
| प्रतीक | = చిహ్నం / గుర్తు Symbol चिह्न |
| कार्यक्रम | = కార్యక్రమం Programme क्रमबद्ध कार्य |
| साध्य | = సాధ్యం Possible संभव |
| तस्वीर | = చిత్రం Picture चित्र |
| उँगली | = వేలు Finger अँगुली |
| अनुच्छेद | = పేరా Paragraph |
| गौरवान्वित | = పేరు ప్రతిష్ఠలున్న / గౌరవించిన appreciation सम्मानित |
| माँग | = గిరాకీ Demand बोलबाला |
| निर्माण | = నిర్మాణం Produce उत्पन्न |
| महत्व | = విలువ, వెల Value मूल्य |
| चयन | = సంగ్రహించడం / ఏరుట; ఎన్నుకోవడం Collection चुनता |
| रोजगार | = వృత్తి/ వ్యాపారం Profession नौकरी |
| जिज्ञासा | = కుతూహలం Curiosity |
| स्वतंत्रा | = స్వాతంత్ర్యం Independence |
| संग्राम | = యుద్ధం War रण |
| आवश्यकता | = ఆవశ్యకత, అవసరం Need |
| करीब | = రమారమి, దాదాపు Nearly लग-भग |

Prepared by:
**Bollu Ramamohan**
M.A.,M.Phil., Ph.D. in Hindi

www.eenadupratibha.net